ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 10.06.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికొద్ది సేపట్లో ప్రారంభిస్తారు.

2. 2027 వరకు మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతు పనులు పూర్తి చేసి సాగునీరు అందించేందుకు తమ అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 ఏళ్ల సువర్ణ పాలన దేశ ప్రగతికి నిదర్శనమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు కొనియాడారు.

4. నైరుతి రుతుపవనాలు మరో నాలుగు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

**‘భారత్ ఫ్యూచర్ సిటీ’**

హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే ‘భారత్ ఫ్యూచర్ సిటీ ’ కల సాకారమయ్యేందుకు తొలి అడుగు పడింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ భవన ప్రారంభోత్సవం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు. ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ నిలవబోతోంది" అని అత్యంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

డెస్క్

**ఎస్.రాంచందర్ రావు**

ప్రజాస్వామ్య భారతదేశ చరిత్రలోనే ఎన్నికైన ప్రధానమంత్రిగా అత్యధిక కాలం సేవలందించి, సరికొత్త రికార్డు సృష్టించిన నరేంద్రమోదీ 12 ఏళ్ల సువర్ణ పాలన దేశ ప్రగతికి అసలైన నిదర్శనమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు కొనియాడారు. ప్రధాని మోదీ దేశ ప్రధానిగా విజయవంతంగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారని , ప్రజలచే నేరుగా ఎన్నుకోబడి అత్యధిక కాలం ప్రధాని బాధ్యతలు నిర్వహించిన ఏకైక భారతీయ నాయకుడిగా సరికొత్త చరిత్ర సృష్టించారని స్పష్టం చేశారు. గత 12 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం "విశ్వాస్, వికాస్, జన్ కళ్యాణ్" అనే లక్ష్యాలతోనే విజయవంతంగా

ముందుకు సాగిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కూడా బిజేపి ఘన విజయం సాధించి నరేంద్ర మోదీ నే మళ్లీ ప్రధానిగా రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

డెస్క్

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

2027 వరకు మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేసి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈరోజు మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణకై జరుగుతున్న పరీక్షల పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... మేడిగడ్డ బ్యారేజీ లోపభూయిష్టమైన నిర్మాణం వల్ల కుంగడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను విశేషణ చేసేందుకు సీడబ్ల్యూసీ, ఎన్డిఎస్ఏ వంటి ప్రతిష్టాత్మకమైన అనుభవం కలిగిన సంస్థలచే పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతికంగా అత్యంత పకడ్బందీ పరీక్షలు నిర్వహించి ప్రాజెక్టు వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్నారం , సుందిళ్ల బ్యారేజీ మరమ్మతులు పనులు చేపట్టినట్లు తెలిపారు.

మరోవైపు, నిజామాబాద్ జిల్లా సిద్దాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించి , 106 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన జాకోరా , చందూర్ ఎత్తిపోతల పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉత్తర తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

పిటిసి, కామారెడ్డి

**వివేక్ వెంకటస్వామి**

తెలంగాణ యువతకు అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా , మందమర్రిలో ఈరోజు టామ్‌కామ్ ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విదేశీ భాషలపై ప్రావీణ్యం ఎంతో అవసరమన్నారు.

బైట్ ... జి. వివేక్

పిటిసి, మంచిర్యాల

**ఆది శ్రీనివాస్ ... సౌండ్ బైట్**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభల్లో పాల్గొని ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్, విప్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**కడియం శ్రీహరి**

ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న గౌడ సోదరులకు భద్రత కల్పించాలనే ఉదేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి కాటమయ్య రక్షణ కిట్లను

ఉచితంగా పంపిణి చేస్తున్నట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈరోజు స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షణ కిట్ల పంపిణి కార్యక్రమానికి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా  నియోజకవర్గ పరిధిలోని 5  మండలాలకు సంబదించిన 678 మంది గౌడ సోదరులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణి చేశారు.

పిటిసి, జనగామ

**కోమటిరెడ్డి**

రాజ్యసభ అభ్యర్థిగా టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించడం చట్ట విరుద్ధమని...  దీనిపై కోర్టు ద్వారా న్యాయపోరాటం చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.. నల్లగొండలో కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాజ్యసభలో మీనాక్షి నటరాజ్          లను ఎదుర్కోలేమనే ఉద్దేశంతోనే ఆమెను డిస్ క్వాలిఫై చేశారని అన్నారు.

డెస్క్

**జూపల్లి**

ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని   , అది ఒక నిరుపేద కుటుంబం జీవితాన్ని మార్చే అద్భుత కార్యక్రమమని  మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి    ,  కొల్లాపూర్, కొడేరు మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై ఆయన క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**వాతావరణం**

నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో  కి ప్రవేశించినా జోగులాంబ గద్వాల జిల్లాలోనే కేంద్రీకృతమయ్యాయి. ఈ రుతుపవనాలు రాష్ట్ర  వ్యాప్తంగా విస్తరించేందుకు ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేవని వాతావరణ       శాఖ అధికారులు తెలిపారు. మూడు, నాలుగు రోజుల్లో విస్తరించే అవకాశాలున్నాయని తెలిపారు. ప్రస్తుతం వీటి ప్రభావంతో  ఈరోజు  నల్గొండ,  రంగారెడ్డి,  నాగర్ కర్నూల్ ,  వనపర్తి,  జోగులాంబ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పారు. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.  రేపు, ఎల్లుండి  గంటకు  40 నుంచి  50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. ఉరుములు      , మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని పేర్కొన్నారు.

డెస్క్

**నా మాతృభూమి ... బైట్**

ప్రతిరోజు కోట్ల మంది భారతీయులు చదివే భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు అనే జాతీయ ప్రతిజ్ఞ రాసిన పైడిమర్రి వెంకట సుబ్బారావు జయంతి వేడుకలు రాష్ట్రీయ శ్రీరాం      సేన ఆధ్వర్యంలో నల్గొండలో ఘనంగా నిర్వహించారు. అలాంటి మహనీయులను ప్రభుత్వం గుర్తించి వారి జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్రీయ శ్రీరామ్ సేన అధ్యక్షులు జిల్లెల గోవర్ధన్ కోరారు

బైట్ ...  జిల్లెల గోవర్ధన్, రాష్ట్రీయ శ్రీరామ్ సేన అధ్యక్షులు

పిటిసి, నల్గొండ

**ప్రకృతి ప్రేమికుడు**

పర్యావరణ పరిరక్షణకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చాలా కృషి చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రకృతి ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ ఆకాశవాణికి తెలిపారు. ప్రధానమంత్రి ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్ పిలుపును స్ఫూర్తిగా తీసుకొని భద్రాద్రి జిల్లాలో ఇప్పటి వరకు అనేక మొక్కలు నాటినట్లు ఆయన చెప్పారు. బైట్: మొక్కల రాజశేఖర్

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ**

పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంతో ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగిందని రాజన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి బతుకమ్మ ఘాట్ వరకు రోడ్డు భద్రత , మత్తు పదార్థాల నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పిటిసి, సిరిసిల్ల

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ**

గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని పలు కాలనీ లలో గంజాయి నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

పిటిసి, మహబూబాబాద్

**భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్**

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..      .  ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు వ్యవసాయ శాఖ సూచనల మేరకు సాగు చేపట్టాలని సూచించారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**పోలీస్ అకాడమీ డైరెక్టర్**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ ఐపీఎస్ అభిలాష బిష్ట్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా   , దేశముఖి గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన గ్రామసభలో ఆమె ఈ రోజు పాల్గొని మాట్లాడారు.

పిటిసి, యాదాద్రీ భువనగిరి

**జనగామ కలెక్టర్**

ప్రజల భాగస్వామ్యం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని  , రామ చంద్రపురం లోని రైతు వేదికలో నిర్వహించిన గ్రామసభకి సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిదిగా హాజరయ్యారు.  ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్త విభజన , పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలకి  అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

పిటిసి, జనగామ